# పద్యమండపం



డా॥ రాళ్లబండి కవితా ప్రసాద్

# పద్యమండపం

## (కవిత్వం)

రచన :

**డా॥ రాళ్లబండి కవితాప్రసాద్**



**కిన్నెర పబ్లికేషన్స్**

2-2-647/153,

సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీ, హైదరాబాద్ - 500 013.

ఫోన్ : 040-27426666

'పద్యమండపం' (కవిత్వం) * రచన : డా॥ రాళ్లబండి కవితాప్రసాద్
* ప్రథమ ముద్రణ మే, 2012 ; * ప్రతులు : 500 * పేజీలు 148
* వెల : రూ. 100/- *

ప్రతులకు : © డా. రాళ్లబండి కవితాప్రసాద్, ఫ్లాట్ నెం.203, టింబు ఎన్‌క్లేవ్, మోతీనగర్ - ఎర్రగడ్డ, హైదరాబాద్-500 018. ఆం.ప్ర. ఫోన్ : 040-23835748, 9949492626 E-mail : kavithaprasadrv@yahoo.com

నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ హైదరాబాద్, విశాలాంధ్ర బుక్‌హౌస్ మరియు అన్ని పుస్తక విక్రయ కేంద్రాలు

డిటిపి : సమంత గ్రాఫిక్స్, ఎస్.ఆర్.టి.8, జవహర్‌నగర్, హైదరాబాదు - 500 020. ఫోన్ : 27670198



# కిన్నెరవాణి

ఇది 'కిన్నెర' 85వ ప్రచురణ. గత 34 ఏళ్లకు పైగా సాహిత్య, సంగీత, నృత్య కార్యక్రమాల నిర్వహణలో 'కిన్నెర' తనదైన రాశిని, వాసిని పెంచుకుంటూ వస్తుంది. భారతీయ సంప్రదాయ సాంస్కృతిక వైభవానికి పునరుజ్జీవనం కల్పించడానికి యథాశక్తి కృషి చేస్తూవస్తుంది.

ప్రస్తుతం మీ ముందు **'పద్యమండపం'** ప్రత్యక్షమైంది. కృతికర్త డా॥ రాళ్లబండి కవితాప్రసాద్ గారు. అగ్రశ్రేణి అష్టావధాన, శతావధాన, ద్విశతావధాన శేఖరులు. సంప్రదాయ కవిత్వంలో విద్వత్కవిగా సుప్రసిద్ధులు. అనేక కావ్య, నృత్యరూపకాల కర్త. ఆధునిక కవిత్వంలోనూ సమర్థమైన కవి. ప్రాచీన, అర్వాచీన సాహిత్యాల సమర్థసమ్మేళనం డా॥ కవితాప్రసాద్ గారు.

ఇటీవల డా॥ కవితాప్రసాద్ గారు రచించిన **"ఇది కవిసమయం"** (కవిత్వం), **"ఒంటరిపూల బుట్ట"** (సచిత్ర కవిత్వ సంపుటి), **"అగ్నిహంస"** (వచన కవితా సంపుటి) గ్రంథాలను కిన్నెర ప్రచురించింది. ఈ మూడు తెలుగు సాహిత్యరంగంలో అద్భుతమైన కవిత్వ పరిమళాలు వెదజల్లాయి. ఎందరో అభిమానుల్ని ఈ కవితా సంపుటులు సంతరించుకున్నాయి. ఈ గ్రంథాలు ప్రచురించినందుకు కిన్నెర గర్విస్తోంది.

డా॥ కవితాప్రసాద్ గారి **'పద్యమండపం'** సుమారు 400 పైగా పద్యాల సమాహారం. ఇది వారు వివిధ సందర్భాలలో ఆశువుగా చెప్పిన పద్యాల

సముచ్ఛయం. అంతరించిపోతున్న తెలుగుపద్య సంస్కృతికి ఈ 'పద్యమండపం' ఒక చైతన్యవంతమైన చర్చావేదిక అవుతుంది.

డా॥ కవితాప్రసాద్ ఆధ్యాత్మిక చింతనతో కొన్ని పద్యాలు, హాస్యంగా కొన్ని పద్యాలు, వ్యంగ్యంగా కొన్ని పద్యాలు రచించారు. ప్రతి పద్యంలో ఏదో ఒక చమత్కారం ద్యోతకం అవుతుంది. కొన్నిట్లో ఆయన తన హృదయఘోషను కూడా చెప్పారు. కవితాప్రసాద్ గారి పద్యం ఎంత పొగరుగా, బిగువుగా ఉంటుందో, ఈ పద్యమండపం ఒక ఉదాహరణ. గంభీరంగా, పదచిత్రాలతో, చమత్కారాలతో, ఆధునిక కాలానికి అద్దం పట్టే భావాలతో వీరి పద్యకవిత్వం సాగుతుంది.

కవికి కవితాశక్తి, సత్కవిత్వయుక్తి ఉండాలే గాని పద్యమైనా, వచన కవిత్వమైనా, పాటైనా, గేయమైనా, ఏరూపమైనా సమస్య కాదు. ఆ రచన పాఠకునికి సూటిగా చేరుతుంది –

**"పద్యమండపం"** తెలుగు పద్య కవిత్వ సంపుటాల్లో ఒక అనర్ఘరత్నంలా నిలుస్తుందని **'కిన్నెర'** నమ్మకం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా సంక్షేమశాఖలలోను, సాంస్కృతిక శాఖలోను, తిరుమల తిరుపతి దేవస్థానంలోను ఎన్నో ఉన్నత ఉద్యోగాలు నిర్వహిస్తూనే నిరంతరం సాహిత్య సృష్టి చేయడం కవితాప్రసాద్ గారి ప్రత్యేకత.

ఈ 'పద్యమండపం' అనే రసవత్కవితా సంపుటిని ప్రచురించే అవకాశం **'కిన్నెర పబ్లికేషన్స్'**కు కల్పించిన డా॥ రాళ్లబండి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పిస్తున్నాం.

భవదీయులు

**రొద్దం ప్రభాకరరావు**,ఐపిఎస్ (రి.)
అధ్యక్షులు
కిన్నెర పబ్లికేషన్స్

**మద్దాలి రఘురాం**
కార్యదర్శి
కిన్నెర పబ్లికేషన్స్

## పద్యమండపంలో ...


| | | |
|---|---|---|
| * | బందరు శతావధాన పద్యాలు | 1 |
| * | విజయవాడ ద్విశతావధాన పద్యాలు | 26 |
| * | దుర్గా! భర్గమార్గ ప్రియా! (దుర్గానక్షత్ర మాలిక) | 73 |
| * | వరంగల్ పాలికా! కాళికా! (భద్రకాళి పద్యమండలం) | 80 |
| * | కాదంబిని (త్రిపుర సుందరి శతకం) | 89 |
| * | కొన్ని పద్యసందర్భాలు | 113 |

# అహంభో ... అభివాదయే ...

అవధాన విద్య నా కారవ ప్రాణమ్ము,
పద్య కవిత్వమ్ము ప్రాణనాడి,
జ్యోతిష శాస్త్రమ్ము చేత వెల్గెడు దివ్వె,
మంత్ర శాస్త్రము నాదుమానసమ్ము,
శాస్త్ర విజ్ఞానమ్ము సకలేంద్రియ స్థాని,
తంత్ర పాండిత్యమ్ము తనువునాకు,
వేదవిద్యా బ్రాహ్మి ఆదిశక్తియె నాకు,
బహు పురాణజ్ఞత బలమునాకు

జీవితము నెట్టుకొనివచ్చు చేవకొరకు
మట్టి వాసన మరువని మనిషి నేను
స్వ స్వరూపానుసంధాన సాధనమున
అహము వీడ యత్నించు ఆత్మ నేను!

వృత్తములౌచు చక్రములు వేగమె సాగ పద్యాశ్వ సంహితల్
చిత్తములోని భావములు చిత్రగతిన్ దుమికించ, కొం
గ్రొత్త విశేషముల్ జనులలో ప్రకటింపగ పద్యకేతనం
బెత్తుచు 'రాళ్లబండి' పరుగెత్తును తారతనాల బండియై!

మీ
రాళ్లబండి కవితాప్రసాద్

# బందరు
# శతావధాన పద్యాలు

# శతావధానం

## అవధాని : రాళ్లబండి కవితాప్రసాద్

## నిర్వహణ : సాహితీ మిత్రులు, మచిలీపట్నం

## (మార్చి 13,14 -1999)

# సమస్యలు

**1. గీతను నమ్మరాదనియె కృష్ణుడు పార్థునితోడ మిత్రమా!**

- కుమారి జాలాది పావని, వేమూరు.

జాతికి దారి చూపి, దృఢ సత్త్వమునిచ్చి మనస్సు నందునన్
భీతిని పారద్రోలి పలువేదనలన్ పరిమార్చు గీత, దు
ర్నీతులబద్ధమిద్దియని నిందలతో పరిహాసమాడినన్
గీతను, నమ్మరాదనియె కృష్ణుడు పార్థునితోడ మిత్రమా!

**2. కోతిని పెండ్లియాడె నొక కోమలి స్నేహితురాండ్రు మెచ్చగా!**

- శ్రీమతి బీవి ప్రశాంతి, అద్దంకి.

భీతమృగాక్షి యొక్కతె వివేచన కోల్పడె చర్మ బాధచే,
నాతికి పెండ్లి కాదని వినాశనమౌనని నేస్తులెంచుచున్
జాతకముల్ గుణింపగ, భిషక్కుని సాయము పొంది, మందొ, మా
కో, తిని పెండ్లియాడె నొక కోమలి, స్నేహితురాండ్రు మెచ్చగా.

**3. గురువుకు పంగనామములు గుట్టుగ పెట్టనివాడు శిష్యుడే!**

- శ్రీ కె. పూర్ణచంద్రరావు, మచిలీపట్నం.

గురువుల చిత్రమొక్కటి అకుంఠిత రీతిని వ్రాసి దానిలో
మరచెను పంగనామములు, మానితమైన ప్రదర్శనంబునం
దరసినవారు దోషమును తామయి చూపకముందె, తానుగా
గురువుకు పంగనామములు గుట్టుగ పెట్టనివాడు శిష్యుడే!

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=835](http://kinige.com/kbook.php?id=835)**

* * *

**Read other books of Dr. Rallabandi Kavita Prasad @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=120](http://kinige.com/kbrowse.php?via=author&id=120)**